దరఖాస్తుల్లో తప్పులను సవరించేందుకే ప్రత్యేక బృందాలు

కామారెడ్డి, ఫిబ్రవరి 7 : ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద ప్రజలు సమర్పించిన దరఖాస్తుల్లో తప్పిదాలను సవరించేందుకు సర్వే బృందాలను నియమించామని, అవి బృందాలు ఈ నెల 10వ తేదీ వరకు గ్రామాల్లో పర్యటిస్తాయని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు కన్స్యూమర్ నంబర్, రేషన్ కార్డు నంబర్ వంటి వివరాలను పొందుపర్చలేదని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేయడానికి ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని, ఈ యాప్ ద్వారా వివరాలను సరిచేస్తారని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోజు కనీసం 30 దరఖాస్తులను పరిశీలించేలా ఆదేశించామని పేర్కొన్నారు.

దవాఖానలో రికార్డుల పరిశీలన

భిక్కనూరులోని ప్రభుత్వ దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్

భిక్కనూరు, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ బుధవారం సందర్శించారు. దవాఖానలో ఓపీ, ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ యోమిమా, ఆరోగ్య విస్తీర్ణాధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణ ఖర్చులపై ఆడిట్

హన్మాజీపేట్ ప్రాథమిక పాఠశాలలో ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 7 : మండలంలోని హన్మాజీపేట్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాలకు వచ్చిన నిధులు, ఖర్చులపై ఆడిట్ నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు, ఖర్చు చేసిన బిల్లులను ఆడిట్ అధికారులు ప్రవీణ్‌కుమార్, శివకుమార్ తనిఖీ చేశారు. ఖర్చు వివరాలను ప్రధానోపాధ్యాయురాలు రాధను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు జీవన్, శహీద్, నీరజ ఉన్నారు.

చెత్తను బయట వేస్తే చర్యలు తప్పవు..

- శానిటేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ జితేశ్ వీ పాటిల్
- పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 7 : ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధవారం పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామాల్లోని రహదారులు, మురికి కాలువలను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రపరిచారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు కోరారు. దోమకొండలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బుధవారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ వరకు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎవరైన చెత్తను బయట వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమానా విధించాలని స్పెషల్ ఆఫీసర్ చిన్నారెడ్డికి సూచించారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్‌రావు, డీఎల్‌పీవో సాయిబాబా, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, ఎంపీటీసీలు రమేశ్, శంకర్, మాజీ సర్పంచ్ అంజలీ, ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ సంబయ్‌రావు, ఎంపీవో తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు. పిట్లంలో ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రహదారులు, డ్రైనేజీలను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. నిజాంసాగర్‌లో తహసీల్దార్ భిక్షపతి, అచ్చంపేటలో ఎంపీడీవో నాగేశ్వర్, బుర్గుల్‌లో ఎంపీవో అబ్బాగౌడ్, నర్సింగ్‌రావ్‌పల్లిలో పశు వైద్యాధికారి యూనుస్ ప్రత్యేకాధికారుల హోదాలో పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొన్నారు. గాంధారిలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారిణి జానకి పరిశీలించారు. ఆమె వెంట కార్యదర్శి నాగరాజు తదితరులు ఉన్నారు. బాన్సువాడ మండలంలోని బోర్లం, బోర్లం క్యాంపు, హన్మాజీపేట్, కోనాపూర్, కొల్లూరు, ఇబ్రహీంపేట్ తదితర గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్య పనులను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. బోర్లంలో ఎంఈవో నాగేశ్వర్‌రావు పారిశుద్ధ్య పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సతీశ్, జనార్దన్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో పారిశుద్ధ్య పనులను డీఎల్‌పీవో శ్రీనివాస్, రాజంపేట మండలం షేర్ శంకర్ తండా గ్రామంలో ఎంపీడీవో బాలకిషన్ ఎంపీవో రఘురాంతో కలిసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. బీబీపేట్‌తోపాటు అన్ని గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో డీపీవో శ్రీనివాస్‌రావు, డీఎల్‌పీవో సాయిబాబా, ఎంపీవో ప్రవీణ్‌కుమార్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుట్కా, గంజాయి, డ్రగ్స్ రహిత గ్రామంగా తీర్చి దిద్దాలని అన్నారు. మాజీ సర్పంచ్ నర్సింహు యాదవ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేశ్, వీడీసీ అధ్యక్షుడు శివలింగం తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శానిటేషన్ పనులను ప్రారంభిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

షేర్ శంకర్ తండాలో మురుగు కాలువలో పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలకిషన్

గాంధారిలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ జానకి

నర్సింగ్‌రావుపల్లిలో నాయకులు, అధికారులతో కలిసి రహదారులను శుభ్రం చేస్తున్న ప్రత్యేకాధికారి

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి
- జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ

అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ

కామారెడ్డి, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ అధ్యక్షతన విద్యా, వైద్యం, ఇతర శాఖల అధికారులతో బుధవారం స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలన్నారు. రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి వాటికి సంబంధించి అంచనాలను తయారు చేయాలన్నారు. ఈ పనులు వేసవి కాలంలో చేపడితే చెరువు ఆయకట్టు కింద వర్షాకాలంలో రైతులకు ఉపయోగపడేలా ఉండాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక ఆమోదం గురించి ఈ నెల 10వ తేదీన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, జడ్పీ సీఈవో సాయాగౌడ్, జడ్పీటీసీలు, పరిశ్రమల శాఖ సోలార్, ఖాదీ, కోఆపరేటివ్, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

మాచారెడ్డి, ఫిబ్రవరి 7 : సేవాలాల్ జయంతి ఈ నెల 15న సెలవు దినంగా ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడు గోపాలకృష్ణ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జయంతిని అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు అంతయ్య, దేవిచంద్, సంతోష్ పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

కామారెడ్డి, ఫిబ్రవరి 7 : కామారెడ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ శనిశెట్టి గౌరీ శంకర్, కో కన్వీనర్ కొక్కొండ రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్లను ఈ నెల 8వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యానగర్ కాలనీలోని ఏపీ డ్రగ్స్ మెడికల్ ఏజెన్సీలో స్వీకరించనున్నట్లు తెలిపారు. 9న నామినేషన్ల ఉపసంహరణ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందని తెలిపారు. 11వ తేదీన జిల్లా కేంద్రంలోని పార్కి కల్యాణ మండపంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 7 : బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, బాలికల ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ఆధ్వర్యంలో మండలంలోని నాగారం, కొల్లూరు గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు బుధవారం ముగిశాయి. బాన్సువాడ ప్రభుత్వ ఏరియా దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి, ప్రోగ్రాం అధికారి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సృజన్‌రెడ్డి, అధ్యాపకులు పద్మ, శ్రీదేవి, స్వప్న, అనుపమ, శ్రీనివాస్‌రావు. వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

రాజంపేట్, ఫిబ్రవరి 7 : మండల కేంద్రానికి చెందిన మెత్తల సందీప్(30) బుధవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై తావునాయక్ తెలిపారు. రైల్వే ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సందీప్ మతిస్థిమితం సరిగా లేదని భార్య, తల్లి తెలిపారు. మృతుడు కామారెడ్డిలో కిరాణ దుకాణంలో పని చేసేవాడన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

22.40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కామారెడ్డి, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 22.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. రాజీవ్ నగర్‌కు చెందిన రేవూరి ప్రభాకర్ వద్ద 9.15 క్వింటాళ్లు, జేపీఎన్ రోడ్‌లో కోడి ప్యాక శ్రీనివాస్ వద్ద 2.25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మల్లికార్జున బాబు, డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య బుధవారం పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ బహిరంగ సభ సమన్వయ కర్తగా జాజాల

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 7: నల్లగొండలో ఈనెల 13వ తేదీన నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు సమన్వయ కర్తగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను పార్టీ నియమించిందని బీఆర్ఎస్ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు సతీశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు సభను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

మేడే బహుమతి ఇవ్వాలని వినతి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 7: తమకు మే డే బహుమతి ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు బల్దియా కమిషనర్ జగ్జీవన్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. మేడే బహుమతిగా రూ.వెయ్యి, మున్సిపల్ కార్యాలయం తరపున రూ.ఐదు వందలు వేతరంతో కలిపి ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Afrin Fatima W/o Mohammad Khaja Moinuddin,** Age 41 Yrs, Occ:Business, R/o H.No. 1-1-39/9/A, Banswada (V&M), Kamareddy (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the RCC Roofed house bearing No. 1-1-39/6/A (Assessment No. 1263112059) admeasuring 116.66 Sq. Yds equal to 97.53 Sq.Mtrs out of which RCC Roofed plinth area 944 Sq.fts situated at Teachers Colony, Banswada Town and mandal, Kamareddy District, within the limits of Municipality, Banswada under the jurisdiction of Regn.Sub Dist Banswada and Dist.Regn.Nizamabad (Subject matter to the Regd.Gift (Settlement) Deed Doct No.4769/2012 Dtd.28.12.2012 SRO Banswada)

Bounded as below: East: Remaining part of Ma.Waheed, **West:** G.P.Road, **North:** Plot No.7 **South:** Plot No.11/2

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

భూమిపూజ చేస్తున్న పెద్దకొడప్‌గల్ ఎంపీడీవో రాణి

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 7: మండలంలోని కాస్లాబాద్ గ్రామ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎంపీడీవో రాణి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రహరీ నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.14లక్షల85వేలు మంజూరయ్యాయని తెలిపారు. ఎంపీటీసీ సాయిలు, నాయకులు కుర్లెపు హన్మాండ్లు, హైమద్, ఎంపీవో సూర్యకాంత్, కార్యదర్శి జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మక్కజొన్న పంట పరిశీలించిన శాస్త్రవేత్తలు

మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు

బిచ్కుంద, ఫిబ్రవరి 7: మండలంలోని పుల్కల్ గ్రామంలో రైతులు సాగుచేస్తున్న మక్కజొన్న పంటను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఏనుగు అనిల్‌రెడ్డి, డాక్టర్ జేకే రేవంత్ మండల వ్యవసాయాధికారి రాజలింగంతో కలిసి బుధవారం పరిశీలించారు. పంటను ఆశించే చీడపీడల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంటకు వడ తెగులు ఆశించిందని, దీని నివారణకు లీటరు నీటిలో ఒక మిల్లీలీటరు టెబుకోనజోల్‌ను కలిపి పంటపై పిచికారీ చేయాలని సూచించారు. ట్రైకోడర్మ విరిడేను పశువుల పేడలో కలిపి వేయాలన్నారు. మక్కజొన్న పంట సరిగా ఎదగడం లేదని, తమను ఆదుకోవాలని రైతులు కోరారు. పుల్కల్ సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, నాయకుడు వెంకట్‌రాంరెడ్డి, ఏఈవో దయానంద్, రైతులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పించిన పోలీసులు

ఎల్లారెడ్డి రూరల్/ పిట్లం/ పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 7: ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ సూచించారు. బుధవారం 'సైబర్ జాగృత్ దివస్' సందర్భంగా ఎల్లారెడ్డిలోని మోడల్‌స్కూల్‌లో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఎస్సైలు నర్సింగ్‌రావు, విజయలక్ష్మి, కానిస్టేబుళ్లు రాధాక్రిష్ణ, సిద్దు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిబాబా, ఉపాధ్యాయులు శశిశంకర్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, ప్రయాణికులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పిట్లం ఏఎస్సై లింబాద్రి అన్నారు. పిట్లం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే తెలియజేయొద్దని సూచించారు. ఏమైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయాగౌడ్, సిబ్బంది వెంకాగౌడ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ పాఠశాలలో ఎస్సై కోనారెడ్డి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రూపంలో మోసం చేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కిషన్, పోలీసు సిబ్బంది రవి, వెంకటేశ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేశ్

కార్మికుల హాజరు తీసుకుంటున్న బల్దియా చైర్మన్

పట్టణ రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 7: పట్టణంలోని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి బల్దియా కార్యాలయం ఎదుట ఆయన బుధవారం ఉదయం కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం వారితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. డ్రైనేజీలు వెనువెంటనే శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బుధవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట గుల్బర్గా ఎమ్మెల్యే అల్లం ప్రభూపాటిల్ ఉన్నారు.

- నిజాంసాగర్, ఫిబ్రవరి 7

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హ్యాపి నైట్స్ బార్ & రెస్టారెంట్, గిరిరాజ్ కాలేజి ఎదురుగా దుబ్బ బైపాస్ రోడ్ నిజామాబాద్‌లో పనిచేయుటకు అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, కుక్, వేయిటర్, సెల్స్‌మెన్, బౌనర్స్, డిజే ఆపరేటర్ & డ్రైవర్ కావలెను. సెల్: 9440645449.

NTZ-5934

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319433-All

పాస్‌పోర్ట్ పోయినది

SHAIK QUAYUM, S/o. BABU MIYA ఇ.నెం.4-70/5/9 యోగేశ్వర కాలనీ, మామిడిపల్లి, ఆర్మూర్, జి॥నిజామాబాద్ నా పాస్‌పోర్ట్ నెం.S 0688647 ఆర్మూర్ నుండి మామిడిపల్లికి బైక్ పై వెళ్ళుచుండగా పోయినది ఎవరికైన దొరికినచో సంప్రదించు ఫోన్ నెంబర్ 80745 88315

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

పండరీపూర్ దిండికి ఘన స్వాగతం

దిండికి స్వాగతం పలుకుతున్న భక్తులు

పిట్లం, ఫిబ్రవరి 7: ముధెల్లి బాల్‌రాజ్‌గౌడ్ మహరాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన పండరీపూర్ దిండి బుధవారం పిట్లం చేరుకున్నది. పిట్లంలోని విఠలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు దిండికి ఘన స్వాగతం పలికారు. భక్తులకు పాదపూజ చేయడంతోపాటు విఠలేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

గాంధారి, ఫిబ్రవరి 7: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత కొలువుల్లో స్థిరపడాలని గాంధారి కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి శిల్ప అన్నారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలోని తమ అనుభవనాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శ్రీకాంత్ నలుగురు విద్యార్థినులకు నగదు పురస్కారాలతోపాటు పాఠశాలకు సౌండ్ సిస్టంను అందజేశారు.

గృహజ్యోతి అమలుకు సహకరించాలి

నిజాంసాగర్, ఫిబ్రవరి 7: గృహజ్యోతి పథకం అమలు కోసం వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో డీఈఈ కామేశ్వర్ కోరారు. మహ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామంలో విద్యుత్ మీటర్ ఆధార్, ఫోన్ నంబర్లతోపాటు తెల్ల రేషన్ కార్డు వివరాలను ట్రాన్స్‌కో సిబ్బంది బుధవారం సేకరించారు. కార్యక్రమాన్ని డీఈఈ పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీ బాలాజీ, సబ్ ఇంజినీర్ అక్షయ్‌కుమార్, లైన్‌మన్ సాయి, గున్కుల్ సొసైటీ వైస్ చైర్మన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కొమలంచలో ప్రత్యేక వైద్య శిబిరం

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

నిజాంసాగర్, ఫిబ్రవరి 7: మహ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామస్తులు వారం రోజులుగా జ్వరాలతో బాధపడుతున్నారు. దీంతో గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. డాక్టర్ రోహిత్‌కుమార్ రోగులను పరీక్షించారు. గ్రామంలో 62 మంది జ్వరంతో బాధపడుతున్నారని, రెండు రోజులుగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షిస్తున్నట్లు డాక్టర్ తెలిపారు. బుధవారం జ్వరం ఉన్న 26 మందిని పరీక్షించి మందులను అందజేశామని అన్నారు. ఆరుగురి రక్తాన్ని సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. శిబిరంలో వైద్యులు సాలోమి, తానాజీ, సిబ్బంది స్వప్న, సాయిలు, ఈశ్వర్‌దాస్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

అమావాస్య స్నానాలకు ఏర్పాట్లు

స్నానాల కోసం ఏర్పాటు చేసిన పాంటేన్లు

రామారెడ్డి, ఫిబ్రవరి 7: మండలంలోని మద్దికుంటలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో మాఘమ అమావాస్య కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తులు స్నానాలను ఆచరించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు పూర్తిచేశారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి, ఆలయ పూజారి గణేశ్ బుధవారం పర్యవేక్షించారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 7: దివ్యాంగ విద్యార్థుల కోసం ఎల్లారెడ్డి పట్టణంలో బుధవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. వైద్యుడు అరుణ్‌కుమార్ తొమ్మిది మంది దివ్